PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 75 | 27 శనివారం, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

- ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం
- ప్రజల జీవన ప్రమాణాల పెంపు
- డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ
- డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ


02

## వందేళ్లలో ఎప్పుడూ చూడని విధ్వంసం..!

- వెనిజులాలో శక్తివంతమైన భూకంపాలు
- రాజధాని కారకాస్‌లో భారీ విధ్వంసం
- కొనసాగుతున్న సహాయక, రెస్క్యూ చర్యలు
- అత్యవసర పరిస్థితి ప్రకటించిన ప్రభుత్వం



02




## పాస్‌పోర్ట్, ఆధార్‌ను ధ్రువీకరణ పత్రాలుగా గుర్తించాలి

- కేంద్ర విదేశాంగశాఖ ప్రకటన సరైంది కాదు
- కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జూన్26( ప్రజా సీమ):**
పాస్‌పోర్ట్ అనేది పౌరసత్వాన్ని నిర్ధరించే పత్రం కాదని కేంద్ర విదేశాంగ శాఖ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందించారు.

...మిగతా 2 లో...

## కొత్త హంగులతో భోగాపురం విమానాశ్రయం...



జూలై 5న ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం!
8నుంచి విమానాల రాకపోకలు ప్రారంభం!!
ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

**భోగాపురం, జూన్26( ప్రజా సీమ):**
ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, నవ్యాంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. జూలై 5న భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని, రికార్డు సమయంలో పనులను పూర్తి చేయించారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తుది అధికారిక షెడ్యూల్ ఆమోదం కోసం రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రస్తుతం వేచి చూస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న విమానాశ్రయం ఐఎన్ఎస్ డేగా నేవీ రక్షణ పరిధిలో ఉండటం వల్ల అంతర్జాతీయ సర్వీసులకు, రాత్రి వేళల్లో విమానాల రాకపోకలకు అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా జీఎమ్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. ...మిగతా 2 లో...



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి
- అందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి
- క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలి
- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన

**అమరావతి, జూన్26 (ప్రజా సీమ):**
వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారుల్ని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి భద్రత, దోమల నియంత్రణ చర్యలపై అధికారులతో చర్చించారు. ప్రజారోగ్య పరిరక్షణను ప్రతి గ్రామ పంచాయతీ అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలన్నారు.

...మిగతా 2 లో...



## పొగాకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వం గట్టి భరోసా

- మార్కెట్ పరిస్థితులపై నిరంతర నిఘా పెట్టాలి
- పొగాకు రైతుల సమస్యలు, ఎరువుల పంపిణీపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్

**అమరావతి, జూన్ 26 (ప్రజా సీమ):**
వర్జీనియా పొగాకు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కొనుగోలు ప్రక్రియను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సరాసరి ధర కిలోకు రూ.200 కంటే తక్కువ ధరకు కొనుగోళ్లు జరిగేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలాని, వర్జీనియా పొగాకు సాగు జరిగే జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పొగాకు కొనుగోళ్లు, రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులు, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ఎరువుల లభ్యత, పంపిణీ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

...మిగతా 2 లో...

## యువశక్తే దేశానికి పెట్టుబడి...

- గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం
- డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం
- హోం మంత్రి వంగలపూడి అనిత.


02




దేశంలో అత్యంత శక్తివంతమైన మానవ వనరులైన యువశక్తి భగ్నం కాకుండా, రాబోయే తరాల అభివృద్ధికి వారిని ఒక పెట్టుబడిగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## వేల మంది సైన్యానికి ఇమామ్ ఎదురు నిలిచారు..!

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఇమామ్ త్యాగాన్ని స్మరించుకున్న ప్రధాని



**న్యూఢిల్లీ,జూన్26( ప్రజా సీమ):**
మొహర్రం పవిత్ర మాసం సందర్భంగా.. సత్యం, ధర్మం కోసం హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన అత్యున్నత త్యాగాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్మరించుకున్నారు. ఈ మేరకు ఆయన తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ (గతంలో ట్విట్టర్) ద్వారా ఒక సందేశాన్ని పంచుకున్నారు. “హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగం... సత్యం, న్యాయం కోసం స్థిరంగా పోరాడేలా ఎంతో మందికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఇది అచంచలమైన ధైర్యం, విశ్వాసానికి సజీవ ప్రతీకగా నిలుస్తుంది” అని ప్రధాని మోదీ తెలిపారు. స్లాం మత ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త మనవడే (కూతురు ఫాతిమా, అల్లుడు అలీల కుమారుడు) హజ్రత్ ఇమామ్ హుస్సేన్. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన మొహర్రంలో 10వ రోజును ‘ఆషూరా’ ( అని పిలుస్తారు. ఈ రోజున షియా ముస్లింలు ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల అమరత్వాన్ని స్మరించుకుంటూ, దీనిని అత్యంత విషాద దినంగా పాటిస్తారు. క్రీస్తుశకం 680 (హిజ్రీ సంవత్సరం 61)లో ప్రస్తుత ఇరాక్ దేశంలోని ‘కర్బలా’ అనే ప్రాంతంలో జరిగిన చారిత్రాత్మక యుద్ధంలో ఈ మహా త్యాగం జరిగింది. ఎదురునిలిచారు.



## ఏపీ, తెలంగాణలో మూడ్రోజుల పాటు భారీ వర్షాలు...

- వాతావరణశాఖ భారీ రెయిన్ అలర్ట్ జారీ
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ

**హైదరాబాద్, జూన్26( ప్రజా సీమ):**
నైరుతి రుతుపవనాలు ఏపీలో విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో భారీ వానలు పడగా.. అమరావతి వాతావరణ కేంద్రం భారీ వర్షసూచన జారీ చేసింది. ...మిగతా 2 లో...

ప్రజాసీమ

# పాస్‌పోర్ట్, ఆధార్‌ను ధ్రువీకరణ పత్రాలుగా గుర్తించాలి

మొదటిపేజీ తరువాయి

కేంద్రం చెబుతున్న విధానం చట్టపరంగా ఒక విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తోందని ఆయన విమర్శించారు. పాస్‌పోర్ట్ పౌరసత్వానికి రుజువు కాదని, ఆధార్ కూడా పౌరసత్వాన్ని నిర్ధరించదని చెబితే, సాధారణ భారతీయుడు తన పౌరసత్వాన్ని ఎలా నిరూపించుకోవాలని ఆయన ప్రశ్నించారు. ఆ అంశంపై ఉన్న అయోమయాన్ని తొలగించేందుకు చట్టాల్లో సవరణలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన 'పాస్‌పోర్ట్ సేవా దివస్' సందర్భంగా భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా విదేశీ ప్రయాణానికి ఉపయోగించే పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి ధ్రువీకరణ పత్రం కాదని స్పష్టం చేసింది. ఆ ప్రకటన అనంతరం సామాజిక మాధ్యమాలు, రాజకీయ వర్గాల్లో చర్చ ప్రారంభమైంది. దీనిపై శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించిన శశి థరూర్, కేంద్రం వైఖరిని ప్రశ్నిస్తూ పోస్టు చేశారు. ఇదిలా ఉండగా, ఆధార్ కార్డుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఆయన ప్రస్తావించారు. ఆధార్ అనేది వ్యక్తి గుర్తింపు, నివాసానికి సంబంధించిన పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి ఆధారం కాదని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని గుర్తు చేశారు. దీంతో ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారం కోట్లాది మంది భారతీయులు ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఆ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆయన కొన్ని సూచనలు కూడా చేశారు. చట్టాల్లో మార్పులు చేసి, ప్రభుత్వం రద్దు చేయనంత వరకు చెల్లుబాటులో ఉన్న భారత పాస్‌పోర్ట్ లేదా సాధారణ ఆధార్ కార్డును భారత పౌరసత్వానికి తుది ఆధారంగా గుర్తించాలని సూచించారు. అలాగే, భారతీయులు, నివాసితులకు ప్రత్యేక రంగు లేదా ప్రత్యేక గుర్తింపుతో ఉండే ఆధార్? కార్డులను యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా జారీ చేయాలని ప్రతిపాదించారు. ఈ విధంగా భారతీయ పౌరులు, పౌరులు కాని వారిని స్పష్టంగా వేరు చేయవచ్చని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత సాధారణ ఆధార్ కార్డు లేదా చెల్లుబాటులో ఉన్న భారత పాస్‌పోర్ట్‌ను పౌరసత్వ ధ్రువీకరణ పత్రంగా ప్రభుత్వం గుర్తించవచ్చని చెప్పారు. దీంతో ఎన్నికల జాబితాల సవరణలు వంటి ప్రక్రియల్లో అనవసర వివాదాలు తగ్గుతాయని, పరిపాలనా ప్రక్రియలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. "ఈ రెండు పత్రాల్లో ఏదో ఒకటి ఉంటే భారత పౌరుడిగా గుర్తించే విధానాన్ని అమలు చేస్తే, పౌరసత్వంపై అనవసర చర్చలకు ముగింపు పడుతుంది. ప్రజలకు కూడా తమ గుర్తింపు విషయంలో పూర్తి చట్టపరమైన స్పష్టత లభిస్తుంది" అని శశి థరూర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం నిర్వహించిన సమావేశంలో భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా ప్రయాణ పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి తుది ఆధారం కాదని వెల్లడించింది. అనంతరం గురువారం కూడా ఆ అంశంపై మరోసారి స్పష్టత ఇచ్చింది. ఇటీవల లేదా గత 12 ఏళ్లలో పాస్‌పోర్ట్‌ను పౌరసత్వ ధ్రువీకరణ పత్రంగా ఎప్పుడూ ప్రకటించలేదని తెలిపింది. దీనికి ఆధారంగా పాస్‌పోర్ట్ చట్టం-1967లోని సెక్షన్-20ను కేంద్రం ప్రస్తావించింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే భారత పౌరుడు కాని వ్యక్తికీ కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్ట్ లేదా ప్రయాణ పత్రాన్ని జారీ చేయవచ్చని ఆ సెక్షన్‌లో స్పష్టంగా పేర్కొన్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా, 2013లో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పులను కూడా కేంద్రం ప్రస్తావించింది. కేవలం పాస్‌పోర్ట్ కలిగి ఉండటం వల్ల మాత్రమే ఒక వ్యక్తి భారత పౌరుడిగా నిర్ధారణ కాదని హైకోర్టు అప్పుడే స్పష్టం చేసిందని తెలిపింది. కేంద్రం వివరణ, శశి థరూర్ వ్యాఖ్యలతో పాస్‌పోర్ట్, ఆధార్, పౌరసత్వ ధ్రువీకరణకు సంబంధించిన అంశం ఇప్పుడు రాజకీయంగా, చట్టపరంగా మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# కొత్త హంగులతో భోగాపురం విమానాశ్రయం...

మొదటిపేజీ తరువాయి

అత్యాధునిక రన్‌వే, అంతర్జాతీయ కార్గో టెర్మినల్, ఏకకాలంలో పదుల సంఖ్యలో విమానాలు పార్క్ చేసే ఏప్రాన్ సౌకర్యాలతో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ రూపుదిద్దుకుంది. ఇది అందుబాటులోకి వస్తే ప్రపంచ దేశాల నుండి నేరుగా విశాఖకు విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. భోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణికుల రాకపోకలకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ఆర్థిక వృద్ధికి ఒక ప్రధాన చోదక శక్తిగా మారబోతోంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న ఫార్మా హబ్‌లు, ఐటీ కారిడార్లు, అక్వా రంగానికి ఈ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ కార్గో సేవలు విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి. ఇక్కడి ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు వీలవుతుంది. దీనివల్ల వందలాది గ్లోబల్ కంపెనీలు ఉత్తరాంధ్ర వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని, తద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సిక్స్ లేన్ బీచ్ కారిడార్ రోడ్డు పనులను కూడా వేగవంతం చేసింది. ఈ కనెక్టివిటీ వల్ల భోగాపురం పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. అలాగే రుషికొండ, భీమిలి, తొట్లకొండ తీరప్రాంతాలు గ్లోబల్ టూరిజం స్పాట్స్‌గా మారబోతున్నాయి. అంతర్జాతీయ పర్యాటకులు నేరుగా ఇక్కడికి చేరుకునే వీలుండటంతో హోటల్, హాస్పిటాలిటీ రంగాలు ఊపందుకోనున్నాయి. గతంలోనే ఈ ప్రాజెక్టుకు బీజం వేసిన చంద్రబాబు నాయుడు, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం పనులపై ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించారు. నిధుల కొరత లేకుండా చూస్తూ, నిర్మాణ సంస్థ జీఎమ్‌ఆర్‌పై ఒత్తిడి తెచ్చి పనులను పరుగులు పెట్టించారు. పౌర విమానయాన శాఖ నుంచి అవసరమైన అన్ని రకాల అనుమతులు, ట్రయల్ రన్స్‌ను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేశారు. జూలై 5న ఈ మెగా ప్రాజెక్ట్‌ను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించి, తమ ప్రభుత్వ డెవలప్‌మెంట్ విజన్‌ను దేశవ్యాప్తంగా చాటాలని కూటమి భావిస్తోంది. ఎయిర్‌పోర్ట్ రన్‌వే, టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ టవర్ పనులు వంద శాతం పూర్తవడంతో పీఎమ్ఓ నుంచి క్లియరెన్స్ రాగానే అధికారికంగా ప్రారంభోత్సవ తేదీని ప్రకటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన ఖరారైతే.. అదే రోజు ఉత్తరాంధ్రలో మరికొన్ని కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం అనేది నవ్యాంధ్రప్రదేశ్ జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ఒక మైలురాయి కాబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదని సామాన్య ప్రజల భావన.

# వందేళ్లలో ఎప్పుడూ చూడని విధ్వంసం..!

మొదటిపేజీ తరువాయి

**కారకాస్, జూన్26( ప్రజా సీమ):**

లాటిన్ అమెరికా దేశమైన వెనిజులాలో గురువారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) రెండు పవర్‌ఫుల్ భూకంపాలు పెను విధ్వంసాన్ని సృష్టించాయి. భారీగా నష్టాన్ని మిగిల్చాయి. రాజధాని కారకాస్‌తో సహా పలు ప్రాంతాల్లో భవనాలు పేకమేడల్లా కుప్ప కూలిపోవడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ప్రకృతి విధ్వంసానికి భారీ నష్టం వాటిల్లినట్లు నివేదికలు వెలువడ్డాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, గత 100 సంవత్సరాలలో వెనిజులాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఇది ఒకటిగా చెబుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం లక్ష మంది వరకు మరణించి ఉండవచ్చు. భూకంపం తరువాత, యూఎస్ పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, అరుబా, కురాకో, బొనైర్ తీరాలకు సునామీ హెచ్చరికను జారీ చేసింది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన తరువాత సుమారు గంట తర్వాత ఆ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. రాజధాని కారకాస్‌లోని అల్టమీరా, చకావో ప్రాంతాలలో అనేక భవనాలు కూలిపోయినట్లు నివేదికలు వెలువడ్డాయి. సహాయక బృందాలు వెంటనే రెస్క్యూ, పునరావాస చర్యలను ప్రారంభించాయి. చకావో ప్రాంతం నుంచి కనీసం 18 మందిని సజీవంగా బయటకు తీశారు. ఫాల్కన్ రాష్ట్రంలో 22 మంది గాయపడినట్లు నిర్ధారించారు. పదిహేను మంది ఇంకా గల్లంతయ్యారు. స్థానిక అధికారులు సహాయక, గాలింపు చర్యలను కొనసాగిస్తున్నారు. తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని చెప్పారు. అత్యవసర పరిస్థితిని ప్రకటించి, అంతర్జాతీయ సహాయం కోరతామని అన్నారు. యుఎస్ జియోలాజికల్ సర్వే తన ప్రాథమిక అంచనాలో, విస్తృత ప్రాణనష్టం, అపారమైన విధ్వంసం సంభవించవచ్చని పేర్కొంది. మృతుల సంఖ్య లక్ష వరకు ఉండవచ్చని ఆ సంస్థ అంచనా వేసింది. అయితే, మొత్తం మరణాలు, గాయపడిన వారి సంఖ్యను ఇంకా అధికారికంగా విడుదల చేయలేదు. ముందస్తు జాగ్రత్త చర్యగా మైకేటియా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. పలు పాఠశాలలను మూసివేశారు. అయితే, చమురు ఉత్పత్తికి గానీ, ఇంధన మౌలిక సదుపాయాలకు గానీ పెద్ద నష్టం జరిగినట్లు నిర్ధారణ కాలేదు. వెనిజులా కరేబియన్ ప్లేట్, దక్షిణ అమెరికా ప్లేట్ కలిసే చోట ఉంది, అందువల్ల అక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. ఏడాదిలో ఒకసారైనా పెద్ద భూకంపం సంభవించే ప్రమాదం ఉంది. మార్చి 26, 1812న, కారకాస్, మెరిడాలో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ సమయంలో వెనిజులా స్పెయిన్ నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడుతోంది. ఖూ+ూ ప్రకారం, ఈ భూకంపంలో సుమారు 30 వేల మంది మరణించారు. దేశ చరిత్రలోనే అత్యంత వినాశకరమైన భూకంపంగా దీనిని పరిగణిస్తారు. 1967 జూలై 29న కారకాస్‌లో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనేక బహుళ అంతస్తుల భవనాలు కూలిపోయాయి. దాదాపు 200 నుంచి 300 మంది మరణించారు. దీని తర్వాత, దేశంలో భవన నిర్మాణ నిబంధనలను మరింత కఠినతరం చేశారు.

## ఏపీ, తెలంగాణలో మూడ్రోజుల పాటు

# భారీ వర్షాలు...

మొదటిపేజీ తరువాయి

జూన్ 26వ తేదీన అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పోలవరం, పశ్చిమగోదావరి, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక మిగతా జిల్లాల్లో కూడా పిడుగులతో కూడిన వానలు కురిసే అవకాశముందని, పొలాల్లో ఉండే కూలీలు, రైతులు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. వర్షాలు పడే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని పేర్కొంది. గడిచిన 24 గంటల్లో పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లిలో 5.2 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదవ్వగా.. కృష్ణా జిల్లా గుడివాడలో 3.5 సె.మీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురంలో 3.5 సె.మీ, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో 3.3 సె.మీ, ఏలూరు జిల్లా భీమడోలులో 3 సె.మీల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. ఇక ఏలూరు జిల్లా కైకలూరులో 2.9 సెంటీమీటర్లు, విజయనగరంలో 2.7 సె.మీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురంలో 2.6 సె.మీ, ఎన్టీఆర్ జిల్లా పాలేరు బ్రిడ్జి 2.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అటు తెలంగాణలో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. జూన్ 26,278వ తేదీల్లో మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది. ఇక జూన్ 27,28వ తేదీల్లో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో భారీ వానలు కురుస్తాయని తటిపింది. ఇక జూన్ 28,29వ తేదీల విషయానికొస్తే.. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించింది. పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరిక జారీ చేసింది.

# ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూన్26( ప్రజా సీమ):**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందుబాటులోకి వచ్చాయనే అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను ఏ విధంగా మారుస్తున్నాయో ఇద్దరు నేతలూ సుదీర్ఘంగా సమీక్షించారు. ధాని మోదీ తన (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సమావేశం గురించి వివరిస్తూ, ఆర్థిక సమ్మిళితంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన గొంతుకగా ఉన్న క్వీన్ మాక్సిమాను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశంలో ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ , ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన వంటి డిజిటల్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నడిచే డిజిటల్ విప్లవం.. ప్రజల జీవన ప్రమాణాల్ని ఏ విధంగా పెంచుతోందో వారు చర్చించారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు భారతదేశ మోడల్ ఒక ఖర్చు-తక్కువ, సులభతరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని భారత ప్రభుత్వం పదేపదే తెలియజేస్తోంది డిజిటల్ చెల్లింపులు, సబ్సిడీల నేరు బదిలీ వంటి కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో అందరికీ సురక్షితమైన, అనుకూలమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడంలో క్వీన్ మాక్సిమా, ప్రధాని మోదీ మధ్య జరిగిన ఈ చర్చలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

క్రమం తప్పకుండా అన్ని పంచాయతీల్లోనూ బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మురుగు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవటం ద్వారా దోమల వ్యాప్తిని కట్టడి చేయగలుగుతామన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, రోజు వారీ చెత్త సేకరణ శాస్త్రీయపద్ధతిలో నిర్వహించాలని, ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. "ఫ్రైడే -- డ్రైడే" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి మురుగునీటి నిల్వలను తొలగించే ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులు, మైక్ అనౌన్స్?మెంట్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఇచ్చే తాగునీటి నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ ఉండాలని పైపు లైన్లలో లీకేజీలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. జారోగ్య పరిరక్షణను ప్రతి గ్రామ పంచాయతీ అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలి. క్రమం తప్పకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి, అన్ని పంచాయతీల్లోనూ బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో అందుబాటులో ఉంచాలి. ముఖ్యంగా వర్షపు నీరు, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవటం ద్వారా దోమల వ్యాప్తిని కట్టడి చేయాలి. శుభ్రత పాటించాలని సూచించారు.

# పొగాకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వం గట్టి భరోసా

మొదటిపేజీ తరువాయి

పొగాకు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, కంపెనీలు నిర్ణయించిన నిబంధనలకు లోబడి పారదర్శకంగా కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ దృష్ట్యా రాష్ట్రంలో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ సహా అన్ని రకాల ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా నిల్వలు, రవాణా, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, కృత్రిమ కొరత, నిల్వదాచివేత, అధిక ధరలకు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పొగాకు బోర్డు 168వ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా మంత్రి ప్రస్తావించారు. 2026?27 పంట సంవత్సరానికి మార్కెట్ పరిస్థితులు, దేశీయ, అంతర్జాతీయ డిమాండ్, రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఈఅం (ఈశ్రీబీవ అబీతీవట ఎతితీణతినితిజీ) పొగాకు ఉత్పత్తి పరిమాణాన్ని సుమారు 81 మిలియన్ కిలోలకు నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే, ఈఅం పొగాకు మార్కెటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, కొనుగోలు విధానంలో పారదర్శకత పెంచడం, పంట నియంత్రణ వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు తీసుకురావడం, రైతులకు మెరుగైన ప్రయోజనాలు కల్పించడం కోసం అన్ని భాగస్వాములతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర, ఖరీఫ్ రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

# యువశక్తే దేశానికి పెట్టుబడి...

మొదటిపేజీ తరువాయి

మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డిపార్ట్మెంట్ ఫర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫెరెంట్లీ ఏబుల్డ్, ట్రాన్స్జెండర్ అండ్ సీనియర్ సిటిజన్స్ శాఖ, ఈగల్ సంయుక్త ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి వంగలపూడి అనిత యువతకు, తల్లిదండ్రులకు కీలక సందేశాన్ని ఇచ్చారు. ?డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం....మాదకద్రవ్యాల జోలికి ఎవరూ పోకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ యాంటీ నార్కోటిక్ క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ?నేటి తరం పిల్లలు ఎంతో ఫాస్ట్ గా, క్లారిటీగా ఉంటున్నప్పటికీ, చిన్న అవగాహన లోపం వల్ల డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్' (నివారణే మేలు) అన్నట్లుగా, యువత వీటి జోలికి వెళ్లకుండా ముందే కాపాడుకోవడం ముఖ్యం అని చెప్పారు. ?60శాతం నుండి 70 శాతం స్నేహితుల ప్రభావమే... దేశంలో దాదాపు 3.5 నుండి 4 కోట్ల మంది గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని, ముఖ్యంగా 13 నుండి 18 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా దీనికి ఆకర్షితులవుతున్నారని హోం మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం స్నేహితుల ఒత్తిడి వల్లే 60 నుంచి 70 శాతం మంది వీటికి బానిసలవుతున్నారని, ఇలాంటి అలవాట్లు చేసే స్నేహితులు శత్రువులతో సమానమని హెచ్చరించారు. ?తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయవద్దు...ఎన్నో కష్టాలకోర్చి, తమ స్థాయికి మించి పిల్లలను హాస్టల్స్ లో ఉంచి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశలను యువత అపహాస్యం చేయవద్దని కోరారు. ఒక్కసారి గంజాయికి బానిసైతే జైలు పాలవ్వడం ఖాయమని, ఈ మధ్య కాలంలో తల్లిదండ్రులు కూడా ఇలాంటి పిల్లలకు బెయిల్ ఇప్పించడానికి ముందుకు రావడం లేదని గుర్తుచేశారు. ? నెంబర్లు గుర్తులేకపోతే యూనివర్సల్ నెంబర్ '112' కు లేదా ఏ ప్రభుత్వ విభాగానికైనా సమాచారం ఇచ్చి, ఈ భూతాన్ని మొక్కలోనే తుంచివేయాలన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా విద్యార్థులంతా "డ్రగ్స్ వద్దు" అంటూ ఏకకంఠంతో స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ అక్కడ ఏర్పాటు చేసిన క్యూఆర్ (ఖీఖీ) కోడ్‌ను స్కాన్ చేసి డిజిటల్ ప్రతిజ్ఞలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్" అన్న గురజాడ మాటలను స్మరిస్తూ, భావితరాల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని సూర్యకుమారి పిలుపునిచ్చారు. ఇంతటి ఘనమైన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మి శా,జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. 20 సూత్రాల కార్యక్రమ అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ....'నషా ముక్త్ భారత్', 'స్వర్ణాంధ్ర' సాధనలో భాగంగా మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించడమే మన అందరి బాధ్యతని పిలుపునిచ్చారు. 2024కి ముందు గంజాయి సాగుకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. పిల్లల భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు నిరంతరం భయంలో బతుకుతున్నారన్నారు. ఇది కేవలం ప్రభుత్వం లేదా ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని ఇదొక సామాజిక సమస్యగా భావించి మన చిన్న సంభాషణ, ఒక మంచి సందేశం ఎంతోమంది జీవితాలను, కుటుంబాలను కాపాడగలవు కాబట్టి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్పందించాలని అన్నారు. అనంతరం నా దేశాన్ని మాదక ద్రవ్యరహితంగా మార్చడానికి నా శక్తి మేరకు నేను కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఈగల్ వింగ్ ఏర్పాటుచేసిన స్టాల్స్ ను హోం మంత్రి పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సిగ్నేచర్ క్యాంపెయిన్ లో "సే నోటు డ్రగ్స్"అని హోం మంత్రి అనిత, డ్రగ్స్ వద్దు బ్రో అని జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మి శా సిగ్నేచర్ లు చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశా,ఈగిల్ వింగ్ ఎస్పీ జి. స్వరూపారాణి, రాష్ట్ర స్థాయి దేవి ఇన్స్టిట్యూషనల్ సొసైటీస్ చైర్ పర్సన్ శ్రీమతి దేవి, స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నీలిమ, ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరంతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు

ప్రజాసీమ

# అసత్య ఆరోపణలపై ఏ విచారణకైనా సిద్ధమే

**- వైకాపా నాయకులు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది - చిల్లర రాజకీయాలు చేయడం నాకు తెలియదు**

**- తెలుగుదేశం యువనేత జునైద్ అక్బరీ వెల్లడి**

మదనపల్లె (ప్రజా సీమ) :



వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలని,వారు చేసిన ఆరోపణలపై ఏ విచారణకైనా తాను సిద్ధమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు,టిడిపి యువనేత జునైద్ అక్బరీ స్పష్టం చేశారు.శుక్రవారం బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జునైద్ అక్బరీ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం ఎంపీ మిథున్ రెడ్డి మదనపల్లె అభివృద్ధిపై,కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేశారన్నారు.అదేవిధంగా గురువారం మదనపల్లె వైకాపా ఇంచార్జి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు ఓ మాజీ సర్పంచ్ చెప్పిన మాటలు విని తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసి,డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.ఇకపోతే నిస్సార్ అహ్మద్ ఇంజనీరుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేశారని ప్రస్తుతం వైసీపీ ఇన్చార్జిగా కొనసాగుతూ కూటమి ప్రభుత్వంపై నాయకులపై పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. చిల్లర రాజకీయాలు చేయడం మాకు తెలియదని నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా పనిచేస్తున్నారని ఆయన సారథ్యంలో నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో అవినీతి,అక్రమాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతలాకుతలమైందన్నారు.ఆ పార్టీ నాయకులు సహజ వనరులను దోచేశారన్నారు.అటువంటి నాయకులు అభివృద్ధిపై మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తనపై చేసిన ఆరోపణలకు వారి దగ్గర రుజువులు ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు.మదనపల్లి నియోజకవర్గంలో వైసీపీ నాయకుల కబ్జాలు అనేకం ఉన్నాయని,అందరి చిట్టాలు మా వద్ద ఉన్నాయని,ఆ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని హెచ్చరించారు .అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు తొమ్మిది నెలల ముందు మంత్రి నారా లోకేష్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరిన షాజహాన్ బాషా మదనపల్లి ఎమ్మెల్యేగా రెండోసారి విజయం సాధించి చరిత్ర సృష్టించారన్నారు.ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రతిరోజు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇక నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించారన్నారు. రెండు రోజులు క్రితం వైసిపి నాయకులు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి క్యాన్సర్ బాధితుడి కోసం పీఎం సహాయ నిధి నుండి రూ.3 లక్షలు నిధులు మంజూరు చేయించారని గొప్పలు చెప్పుకుంటున్నారని,గత రెండేళ్ల కాలంలో మదనపల్లి నియోజకవర్గంలో 900 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.8.23 కోట్లు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే జహాకే దక్కుతుందన్నారు. 2024 ఎన్నికల్లో చిత్తుగా ఓడినా ఆ పార్టీ నేతలకు బుద్ధిరాలేదని,ఇదే విధానాన్ని వారు అవలంబిస్తే వైసిపి భూస్థాపితం కావడం ఖాయమన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలయికలో ఏపీ సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనిస్తోందని, మరో 20 ఏళ్ల పాటు కూటమి అధికారంలో ఉంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎస్.ఎం రఫీ,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తలారి రాధా,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు భారతి నాయుడు,మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి, శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ సభ్యురాలు నాగమణి, నాయకులు గంగారపు రామ్మూర్తి నాయుడు, రాగినేని రఘుపతి నాయుడు, ఎస్.ఆర్.షంషీర్, యర్రబల్లి వెంకటరమణారెడ్డి,ఏఎంసి డైరెక్టర్ ఇడగొట్టి రెడ్డి శేఖర్ (డ్యాన్స్ రెడ్డి),కాశి శ్రీరామ్ వాల్మీకి,ప్రభాకర్, జయరామ్ యాదవ్,గిరీష్ కుమార్,జెసిబి వేణు,అన్వర్ బాషా,గౌస్ అజామ్,దాదు,సికిందర్,శ్రీరామ వినోద్ కుమార్,జీవి నాయుడుతోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ 75 శాతం పూర్తి..

**అపోహలు నమ్మొద్దు:ఆర్డీఓ నారాయణరెడ్డి**

పీలేరు (ప్రజా సీమ)

పీలేరు తహసీల్దార్ కార్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో ఇప్పటివరకు సుమారు 75 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 25 శాతం పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పీలేరు ఆర్డీఓ, స్పెషల్ ఆఫీసర్ నారా యణరెడ్డి తెలిపారు.శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివ కుమార్‌తో కలిసి ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై కొందరు ప్రచారం చేస్తున్న అపోహలను ప్రజలు నమ్మవద్దని, ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఇంటింటికి వచ్చే బీఎల్వోలకు అవసరమైన వివరాలు అందించి పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అధికారులు నిర్దేశిత గడువులోగా మిగిలిన 25 శాతం పనులను పూర్తి చేసి, ప్రతి అర్హ ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల సహకారంతో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని ఆర్డీఓ నారాయణరెడ్డి తెలిపారు.




# భాకరాపేటలో జెక్కే వారి వివాహ వేడుకలు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు**

సిద్ధవటం (ప్రజా సీమ ప్రతినిధి,నాయుడు )

నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నేతలు ముత్యాల తలంబ్రాలతో ఆశీర్వదించారు మండలంలోని భాకరాపేట గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో, నూతన దంపతులు, జెక్కే నాగరాజు నాయుడు, లోకేశ్వరి వివాహం సందర్భంగా మండల టిడిపి నేతలు ముత్యాల తలంబ్రాలతో ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త జీవితంలో అడుగుపెడుతున్న దంపతులకు అష్ట ఐశ్వర్యాలు కలిగి సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం ఆర్ సి నాయుడు , రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, నిత్య పూజ కోన చైర్మన్ రాజేంద్రప్రసాద్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి,, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు టిడిపి యువనేత తుర్ర ప్రతాప్ నాయుడు, టిడిపి నేతలు మల్లు విజయభాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పిచ్చి రెడ్డి, బాలినేని సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు






# ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది

**-ప్రజా దర్బార్ లో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం-రాజంపేటలో నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి**





రాజంపేట,(ప్రజా సీమ)

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటికి వేగవంతమైన పరిష్కారం అందించాలనే సంకల్పంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత సామాజిక,ఆర్థిక సమస్యలకు సంబంధించిన అర్జీలను వినతి పత్రాలను చమర్తి జగన్ మోహన్ రాజు కి అందజేశారు.అనంతరం ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడిన చమర్తి ప్రతి అర్జీని స్వయంగా పరిశీలించి,సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు రెవెన్యూ సమస్యలు , భూ వివాదాలు , పెన్షన్స్ మంజూరు,గృహాల మంజూరు,త్రాగునీటి సరఫరా,విద్యుత్ సమస్యలు,సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను నియోజకవర్గ ఇన్చార్జ్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ప్రజల ప్రతి ఒక్క సమస్యను ఓపికగా విన్న ఇన్చార్జ్ బాధితులకు ధైర్యం చెబుతూ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సమస్యల తీవ్రతను బట్టి కొన్ని అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో నేరుగా ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలకు వేగంగా పరిష్కారం చూపడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చమర్తి స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిశీలించి త్వరగా తిన పరిష్కరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖలకు పంపించి సమస్యల పరిష్కారం దిశగా నిరంతర పర్యవేక్షణ చేపడతామని తెలియజేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం తన బాధ్యత అని పేర్కొన్నారు.వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం తన విధి అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజీ ఉండదని ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకొని పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.ప్రజాదర్బార్ వంటి కార్య క్రమాల ద్వారా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశం లభిస్తుందని,సమస్యలను క్షేత్రస్థాయిలో తెలు సుకొని వెంటనే పరిష్కార మార్గాలు అన్వేషించ వచ్చునని చమర్తి తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు చూపుతున్న ప్రత్యేక చొరవకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుం టుండటంపై పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కి తమ పూర్తి మద్దతు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రజలు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నియోజక వర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు చూపుతున్న అంకితభావం,స్పందన, చొరవ కారణంగా రాజంపేట నియోజకవర్గ ప్రజల్లో ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయ పడ్డారు. ప్రజల కోసం అందుబాటులో ఉంటూ,వారి సమస్యలను వినడం,వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టడం ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ చంగల్ రాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్ర హ్మణ్యం నాయుడు, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్, ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ కలి శెట్టి రమేష్, ఒంటిమిట్ట సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డియ్య నాయుడు,అంజిబాబు ఆచారి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుపై అసత్య ప్రచారాలను నమ్మవద్దు

**- ప్రజలకు మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచనలు**

మదనపల్లె (ప్రజా సీమ) :



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ జూన్ 15 నుంచి మదనపల్లె డివిజన్లో ప్రారంభమైందని,ఈ సందర్భంగా సోషల్ మీడియాలో వస్తున్న ఓట్లు తొలగిస్తారనే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచించారు.శుక్రవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఇంటికీ బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు) స్వయంగా వెళ్లి అవసరమైన ఫారాలను అందజేస్తారని చెప్పారు.ఫారాలను నింపడం రాని వారికి కూడా బిఎల్ఓలే పూర్తిసహాయం అందిస్తారని తెలిపారు.ప్రజలు తమ ఓటరు వివరాలను ఈసీఐఐ యాప్ లేదా ఓటర్స్.ఈసీఐ.జిఓవి.ఇన్ ద్వారా కూడా సులభంగా నమోదు చేసుకోవచ్చుని,సవరణలు చేసుకోవచ్చని వెల్లడించారు.ఎలాంటి సందేహాలు ఉన్నా సమీపంలోని బిఎల్ఓలను లేదా సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు అంధకారమే

**- అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం**

**- మదనపల్లె పట్టణంలో 'యాంటీ డ్రగ్' అవగాహన సదస్సు**

మదనపల్లె (ప్రజా సీమ) :




అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలో శుక్రవారం ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో విద్యార్థులు,ప్రజలతో కలిసి భారీ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు సేవించినా,విక్రయించినా కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామన్నారు.డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోవడంతోపాటు పాస్‌పోర్ట్ కూడా లభించదన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో కూల్ లిప్స్ లాంటివి అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఉపాధ్యాయులు సైతం అప్రమత్తంగా ఉండి విద్యార్థుల బ్యాగులను తనిఖీ చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లకు డ్రగ్ టెస్టింగ్ కిట్స్ సరఫరా చేశామని అనుమానితులను తనిఖీలు చేసి,డ్రగ్స్ తీసుకున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత్తు పదార్థాల విక్రయాలపై ప్రజలు నిర్భయంగా 1972కు సమాచారం అందించాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్నారు.మత్తు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి కోరారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల చేత మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఇదే స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ యాంటీ డ్రగ్ ర్యాలీలను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ,ధాత్రి పౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ స్వాతి,పోలీస్ అధికారులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# బహుదాపై ఛత్రపతి విగ్రహ ఏర్పాటు సమంజసం కాదు

- అధికారులు దీనికి అనుమతులు ఎలా ఇచ్చారు
- శివాజీ విగ్రహాన్ని మరోచోట ఏర్పాటు చేయాలి
- వాల్మీకి జనసైనిక్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముత్తరాశి హరికృష్ణ డిమాండ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణ నడిబొడ్డున ప్రవహిస్తున్న బహుదా కాలువపై ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు సబబు కాదని వాల్మీకి జనసైనిక్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముత్తరాశి హరికృష్ణ పేర్కొన్నారు.శుక్రవారం చిత్తూరు బస్టాండ్ వాల్మీకి కూడలి వద్ద వాల్మీకి సంఘాల నాయకులతో కలిసి వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్తరాశి హరికృష్ణ మాట్లాడుతూ తాము చత్రపతి శివాజీకి,ఆ కులానికి వ్యతిరేకం కాదన్నారు.నాడు శివాజీ మొగల్ చక్రవర్తులతో పోరాటం చేసే రోజుల్లో బోయ భీమన్న ఆయనకు చేదోడు,వాదోడుగా నిలిచారని గుర్తుచేశారు.అయితే బహుదాకాలువపై అక్రమ కట్టడాలు నిర్మించరాదని ప్రభుత్వం స్పష్టమైన జీవో ఇచ్చిందని,అయితే ఛత్రపతి విగ్రహ ఏర్పాటుకు ఎవరు అనుమతులు ఇచ్చారని సూటిగా ప్రశ్నించారు.బహుదా కాలువ మొత్తం 25 చెరువులతో అనుసంధానం కలిగి ఉందని 1996 జూన్ 14న ఆకస్మిక వరదలు సంభవించడంతో సుమారు 30 వాల్మీకి కుటుంబాలు గల్లంతయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని అక్కడి నుండి మరోచోటికి తరలించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా కలెక్టర్,మున్సిపల్ అధికారులకు వాల్మీకి సంఘాలు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు.కొన్ని దశాబ్దాలుగా వాల్మీకి కూడలిగా ఇది ప్రసిద్ధిగాంచిందన్నారు.అయితే వాల్మీకుల తెలియజేస్తున్న నిరసనలను కొందరు అధికారులు తేలికగా తీసుకుంటున్నారని,వారు తేరుకోకపోతే మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.అదేవిధంగా కూటమి పార్టీల నాయకులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని,లేనిపక్షంలో వాల్మీకులు వారికి దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇప్పటికైనా దీనిపై అధికారులు,ప్రభుత్వ పెద్దలు స్పందించి చత్రపతి శివాజీ విగ్రహాన్ని మరోచోటి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘాల నాయకులు పూలకుంట్ల హరిబాబు, మేకల విజయ మోహన్,విష్ణు చైతన్య,వేణు, రామకృష్ణ,నరసింహా, శంకర, రాజేష్, తేజ సూరి తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు






**రాజంపేట (ప్రజా సీమ)**

అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక ఆపన్న హస్తమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు అనారోగ్యంతో బాధపడుతున్న 35 మందికి దాదాపు 23,68,369 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను జగన్ మోహన్ రాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియజేసారు. ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రిలో కూడా పేదవాడు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని,పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని , పేదల సంక్షేమమే ప్రభుత్వ ఆశయమని, ఆపన్నులకు సీఎం సహాయనిది చెక్కులు వరమని,దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి సిఎం సహాయనిధి సాయాన్ని ముఖ్యమంత్రి మంజూరు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ చంగల్ రాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్,ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ కలి శెట్టి రమేష్,ఒంటిమిట్ట సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డియ్య నాయుడు, అంజిబాబు ఆచారి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాంప్రసాద్ నాయుడు మరణం బాధాకరం





**పెనగలూరు( ప్రజా సీమా )**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలోని పెనగలూరు గ్రామ వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెనగలూరు మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగినేని రాంప్రసాద్ నాయుడు ని విధి వక్రీకరించి అతి చిన్న వయసులోనే గుండెపోటుతో ఆకస్మాత్తుగా మరణించడం తో 26.06.2026 వ తేదీన శుక్రవారం నాడు వారి స్వగృహం నందు వారి భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం స్వయంగా పాడె మోసి అంత్యక్రియలలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాధ నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ కార్పొరేషన్ చైర్మన్ కే.కే. చౌదరి మరియు పెనగలూరు మండల ఇంచార్జి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా కస్తూరి విశ్వనాధ నాయుడు మాట్లాడుతు అతి చిన్న వయసులోనే విధి వక్రీకరించి గుండెపోటుతో ఆకస్మాత్తుగా రాంప్రసాద్ నాయుడు మరణం తెలుగుదేశం పార్టీకి తీవ్రమైన లోటు అన్నారు ఒక సామాన్య కార్యకర్త నుండి బూత్ ఇన్చార్జిగా, యూనిట్ ఇన్చార్జిగా, ప్రస్తుతం పెనగలూరు మండల పార్టీ ఉపాధ్యక్షులుగా చేసిన సేవలు మర్చిపోలేనటువంటి విషయం. ఏది ఏమైనా కూడా రాంప్రసాద్ నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. అదేవిధంగా రాంప్రసాద్ నాయుడు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్లవేళలా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కస్తూరి విశ్వనాధ నాయుడు తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కె.కె చౌదరి పెనగలూరు మండలం టీడీపీ ఇంచార్జి నారాయణ రెడ్డి మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం లోని 5 మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు బంధుమిత్రులు ఆప్తులు శ్రేయోభిలాషులు భారీగా తరలివచ్చి అంత్యక్రియలలో పాల్గొనడం జరిగినది.

# రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

## - ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి డిమాండ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆరుగాలం కష్టపడి,పెట్టుబడి పెట్టి రైతులు పండిస్తున్న పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు.శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలోని రైతు సంఘం కార్యాలయంలో ఏపి రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభ జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగ సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు.రైతులు పండించిన పొగాకు,మిర్చి,పత్తి,జొన్న,వరి,టమోట తదితర పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారన్నారు.ప్రభుత్వం రైతు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి, కోల్డ్ స్టోరేజీలను నిర్మించి రైతు పండించే అన్నిపంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.అన్నమయ్య జిల్లా కార్యదర్శి రామచంద్ర మాట్లాడుతూ రైతులకు పంటల భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.హంద్రీ-నీవా కాలువలు పూర్తిచేసి, చెరువులకు చెరువులకు అనుసంధానం చేసి నీళ్లు ఇవ్వాలని కోరారు. పాడి పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లిపోతోందని కావున పాడి రైతులను ఆదుకోవాలని, పెట్టుబడి ఖర్చు ఎక్కువ అవుతున్నందున పాల ధరలను పెంచి ఇవ్వాలన్నారు.టమోటా రైతులను నష్టాల నుంచి గట్టెక్కించడానికి జ్యూస్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని,కోల్డ్ స్టోరేజీలను తక్షణ కర్తవ్యంగా ఏర్పాటు చేసి టమోటా రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా ఎం.మనోహర్ రెడ్డి,కార్యదర్శిగా ఎస్. రామచంద్ర, కమిటీ సభ్యులుగా ఎన్.వెంకటరమణారెడ్డి, ఎం.రమేష్ బాబు, సుబ్రమణ్యంరెడ్డి, పెద్ద రెడ్డప్పలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.




# కేంద్రం కీలక నిర్ణయం

## - ఎల్పీజీ పై ఆంక్షలు ఎత్తివేత

హోటల్స్, రెస్టారెంట్లకు బిగ్ రిలీఫ్!

ఎల్పీజీ పై ఆంక్షలు ఎత్తివేత

హోటల్స్, రెస్టారెంట్లకు బిగ్ రిలీఫ్!

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతుండటంతో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

కమర్షియల్ ఎల్పీజీ సరఫరా పై ఆంక్షలు ఎత్తివేత

వాణిజ్య వినియోగదారులకు భారీ ఊరట

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

పశ్చిమాసియాలో కొంత కాలంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్నాయి. అమెరికా- ఇరాన్ తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకోవడం, పూర్తి స్థాయిలో పరిష్కారం దిశగా చర్చలు సానుకూలంగా సాగిస్తుండటం ఇందుకు కారణం. కొద్ది రోజుల కిందట ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన సరఫరా అంతరాయాలు నెలకొనగా ఇప్పుడు ఇది కూడా సాధారణ స్థితికి వస్తోంది. దీంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హోటల్స్, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థలు, పరిశ్రమలకు సరఫరా చేసే కమర్షియల్ ఎల్పీజీ పై విధించిన అన్ని పరిమితుల్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. యుద్ధ సంక్షోభానికి ముందు ఉన్న స్థాయికి సరఫరాల్ని పునరుద్ధరించింది. పెట్రోలియం, సహజ వాయు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి పెరగడం సహా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఎల్పీజీ ట్యాంకర్లు వస్తుండటం వల్ల సరఫరా గణనీయంగా మెరుగుపడిందని తెలిపింది. దీంతో వాణిజ్య ఎల్పీజీ సరఫరాల్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించినట్లు వెల్లడించింది. భారత్‌కు అవసరమైన వంట గ్యాస్‌లో దాదాపు 90 శాతం పశ్చిమాసియా నుంచే దిగుమతి అవుతుంది. అయితే ఇరాన్ - ఇజ్రాయెల్ - అమెరికా ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధి చుట్టూ నెలకొన్న అనిశ్చితి కారణంగా భారత ఎల్పీజీ దిగుమతుల పై ప్రభావం పడింది. ఈ క్రమంలోనే దేశీయంగా గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం అప్పటికప్పుడు అత్యవసర చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగానే హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర పరిశ్రమలకు సరఫరా చేసే కమర్షియల్ ఎల్పీజీపై పరిమితులు విధించింది. అందుబాటులో ఉన్న నిల్వల్ని గృహ వినియోగదారులకు మళ్లించింది. ఇప్పుడు పరిస్థితులు కుదుటపడగా ఆ ఆంక్షల్ని ఎత్తివేస్తూ సాధారణ స్థితికి చేర్చినట్లు ప్రకటించింది. అమెరికా - ఇరాన్ యుద్ధం ప్రారంభ సమయంలో కమర్షియల్ ఎల్పీజీ సరఫరాను కొన్ని రంగాలకు కేంద్రం పూర్తి స్థాయిలో నిలిపివేయగా తర్వాత దశల వారీగా తొలగిస్తూ వచ్చింది. అయినప్పటికీ అనేక పరిశ్రమలు తమ సాధారణ అవసరాల కంటే 50 శాతం తక్కువ ఎల్పీజీతోనే కార్యకలాపాలు సాగించాయి. మరో వైపు సంక్షోభం వేళ ఎల్పీజీ ఉత్పత్తిని పెంచేందుకు మోదీ సర్కార్- ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్ట్ కింద ప్రత్యేక అధికారాల్ని వినియోగించింది.



### రిలయన్స్ పైనా ఆంక్షలు - ఇప్పుడు రిలీఫ్

గతంలో ఎల్పీజీ తయారీలో ఉపయోగించే సీ3, సీ4 హైడ్రోకార్బన్ గ్యాస్ స్ట్రీమ్స్‌ను పూర్తిగా ఎల్పీజీ ఉత్పత్తి కోసమే వినియోగించాలని రిఫైనరీలకు ఆదేశించింది. ఇది రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా ఇతర ప్రైవేట్ రిఫైనరీలపై గణనీయమైన ప్రభావం చూపించింది. తమ అత్యంత లాభదాయకమైన పెట్రోకెమికల్స్ ఉత్పత్తిని తగ్గించుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు కేంద్రం నిర్ణయంతో భారీ ఊరట లభించినట్లయింది. ఇవి యుద్ధం ముందటి స్థాయిలో సీ3, సీ4 వాయువులను తిరిగి వినియోగించుకోనున్నాయి. దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తి రోజుకు కనీసం 40 వేల టన్నుల కంటే తక్కువగా ఉండకుండా చూసుకోవాలని ఆయిల్ కంపెనీలకు స్పష్టం చేసింది. బల్క్ ఎల్పీజీ సరఫరా విషయంలో కూడా కేంద్రం ఆంక్షల నుంచి సడలింపులు ప్రకటించింది. సంక్షోభం ప్రారంభంలో పూర్తిగా బల్క్ ఎల్పీజీ సరఫరా నిలిపివేయగా..ఇప్పుడు సంక్షోభానికి ముందటి వినియోగ స్థాయిలో 50 శాతం వరకు పునరుద్ధరించింది. దీంతో ఎన్నో పరిశ్రమలకు కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఉపశమనం లభించనుంది. మరోవైపు పర్యావరణహిత ఇంధనమైన పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని కూడా ప్రభుత్వం మరింత ప్రోత్సహించనుంది. వినియోగదారులను అటు వైపు మళ్లించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఇప్పటికే పీఎన్జీ కనెక్షన్ తీసుకున్న వినియోగదారులు, సంస్థలు అదే విధానంలో కొనసాగాలని స్పష్టం చేసింది. పిఎన్జి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఇతర అర్హులైన ఎల్పీజీ వినియోగదారులను కూడా దశల వారీగా పీఎన్జీకి మార్చేందుకు కేంద్రం చర్యలు తీసుకోనుంది...

# మెట్టు రెడ్డి బావి సెంటర్ లోని వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ

## సెంటర్లోని వారికి హోమియో మందులు పంపిణి

**ప్రజా సీమ ప్రతినిధి - చిట్టమూరు**

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మెట్టు పంచాయితీ పరిధిలోని రెడ్డి భావి సెంటర్ పరిధిలో ఉన్న యేసు మందిరం వద్ద శుక్రవారం ఆ గ్రామ గిరిజనులకు ఎం.వి రావు ఫౌండేషన్ వారు వృద్ధ మహిళలకు చీరలు, గ్రామ ప్రజలకు చిన్నారులకు హోమియో మందులు పంపిణీ చేశారు. ఎం.వి రావు ఫౌండేషన్ తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గత 18 సంవత్సరాలలో నేటికి 11,501 సేవా కార్యక్రమంలో రెడ్డి బావి సెంటర్లోని గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రెడ్డి పావి సెంటర్లో ఉన్న గిరిజనులందరికి ఈ సీజన్లో వచ్చే అమ్మవారు చికెన్ పాక్స్ లాంటివి రాకుండా హోమియో మందులను ముందస్తు జాగ్రత్త చర్యగా కాలనీ వాసులు అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, అంగనవాడి టీచర్ సుహాసిని గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

ప్రజాసీమ

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరుకు న్యాయం జరగాలి

## - ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి స్పష్టం- వైఎస్సార్సీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం






మదనపల్లె : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం కోసం మదనపల్లె వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్ రూమ్‌ను అధిష్టానం సూచన మేరకు శుక్రవారం శాసన మండలి సభ్యురాలు కల్పలత రెడ్డి సందర్శించి సమీక్షా సమావేశం నిర్వహించారు.మదనపల్లె నియోజక వర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆమెకు పార్టీ నాయకులు స్వాగతం పలికారు.అనంతరం వార్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సమాచార వ్యవస్థ,పోలింగ్ కేంద్రాల వారీగా జరుగుతున్న సమన్వయ ప్రక్రియ, బీఎల్ ఏల పనితీరు, రోజువారీ నివేదికల నిర్వహణను ఆమె పరిశీలించారు. నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్న తీరును ప్రశంసించారు.ఈ సందర్భంగా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి మదనపల్లె నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వారీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతి,బీఎల్‌ఏల పనితీరు, క్షేత్ర స్థాయిలో చేపడుతున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఎస్.నిసార్ అహ్మద్ మాట్లా డుతూ మదనపల్లె నియోజకవర్గంలోని ప్రతి అర్హ ఓటరు జాబితాలో కొనసాగేందుకు పార్టీ యంత్రాంగం అత్యంత బాధ్యతాయుతంగా పనిచేస్తోందని,బీఎల్‌ఏలు ఇంటిం టికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తున్నా రన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల నరసింహా రెడ్డి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగు తోందని,పార్టీ నియమించిన బీఎల్‌ఏలు,క్లస్టర్ ఇన్‌చార్జీలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా అత్యంత కీలకమైంది కావడంతో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి మాట్లాడుతూ ప్రతి అర్హ ఓటరుకు న్యాయం జరిగేలా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించాలని పార్టీ నాయకులు, బీఎల్‌ఏలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్.నవాజ్,మదనపల్లె రూరల్ బూత్ కమిటీ అధ్యక్షుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,నిమ్మనపల్లె బూత్ కమిటీ అధ్యక్షులు రామమోహన్ రెడ్డి,ఈశ్వర్ నాయక్, గ్రానైట్ మహేష్,బయ్యా రెడ్డి,వడిగల శ్రీకాంత్, గుడిటి చరణ్, శంకర్ నాయక్,భాను,పవన్,నాసీర్,జహీర్ తదితరులతో పాటు బిఎల్‌ఏలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం

## - అధ్యక్ష,కార్యదర్శులుగా ఎస్.విజయన్,జక్కల వెంకటేష్ నియామకం

మదనపల్లె (ప్రజా సీమ) :



ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జిల్లాస్థాయి జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకొన్నారు.అధ్యక్షులుగా ఎస్.విజయన్, కార్యదర్శిగా జక్కల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఓబులేసు,సహాయ కార్యదర్శిగా జగన్ బాబు,కోశాధికారిగా అంజిలతో పాటు పదిమంది జిల్లా సమితి సభ్యు లుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్య దర్శులు ఎస్.విజయన్, జక్కల వెంక టేష్ మాట్లాడుతూ మా ఎంపికకు సహక రించిన రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్, ఏరియా కార్యదర్శి పి.మురళిలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,వారు మా మీద పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా యువజనుల పక్షాన,నిరుద్యోగుల సమస్యల పైన, గంజాయి ,డ్రగ్స్ లాంటి వాటిపైన నిరంతరం రాజీలేని పోరాటాలకు శ్రీకారం చుడతామని వారు స్పష్టం చేశారు.నూతన కమిటీకి ఏఐవైఎఫ్,సిపిఐ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# వైకాపాకీ అధికారం ఇస్తే ఆ ఐదేళ్లు అరాచక పాలనే

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట,(ప్రజా సీమ)

గత వైకాపా ప్రభుత్వ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని,వైకాపా అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించి జగన్ మోహన్ రాజు అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత ఐదేళ్లు వైకాపాకు అధికారం ఇస్తే అభివృద్ధి చేయడం చేతగాక రాష్ట్రంలో అరాచక పాలన సాగించారని చమర్తి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, అదేవిధంగా జరిగిన అభివృద్ధిని కూడా ప్రజలకు తెలియజేయాలని చమర్తి దిశా నిర్దేశం చేశారు. సమిష్టి కృషితో పార్టీ మరింత బలోపేతం అవుతుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు / వైస్ చైర్మన్ చెంగల్ రాయుడు / పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్/ పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు/ కౌన్సిలర్స్ పసుపులేటి సుధాకర్/ గుణకాల చిన్న/ రాజేష్ ఆచారి/ మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమౌళి/ మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు/ జంగం శెట్టి సుబ్బయ్య/ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డి నాయుడు / ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్/ మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు/ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్ / ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మంద శ్రీనివాసులు / చుండు సుధీర్/ యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ / నేతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజీవ్ నగర్ కాలనీ చిన్న

## ఎస్ఐఆర్ అవగాహన సమావేశంలో వినతులు..

## కాలనీ సమస్యలపై చర్చ

పీలేరు ప్రజాసీమ :

పీలేరు పట్టణంలోని వి.ఎస్.ఆర్. కళ్యాణ మండపంలో పీలేరు, కలికిరి, కే.వి.పల్లి మండలాలకు సంబంధించిన సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (రా×=) ప్రక్రియపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన చిన్న మర్యాదపూర్వకంగా ఎంపీ మిథున్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కాలనీకి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరినట్లు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా మినహాయించబడకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, అభ్యంతరాల పరిష్కారంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి, పరిశీలకులు ఉదయ్, డా. ఇక్బాల్ అహ్మద్, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇరుగులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

సిద్ధవటం (ప్రజా సీమ ప్రతినిధి,నాయుడు)



మండలంలోని మూలపల్లె క్లాస్ సమీపాన వెలసిన గ్రామ దేవత శ్రీ ఇరుగులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలంలోని మూలపల్లి క్రాస్ సమీపాన తెలిసిన శ్రీ ఇరుగులమ్మ అమ్మవారికి శుక్రవారం, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి, కుంకుమార్చన అభిషేకాలు వంటి విశేష పూజలు నిర్వహించి పసుపు కుంకుమతో అలంకరించారు సిద్ధవటం గ్రామ నివాసులు గట్టుపల్లి వెంకటసుబ్బయ్య, ధర్మపత్ని పద్మజ కుటుంబీకులు అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారిని దర్శనం చేసుకున్న భక్తులకు అనుగ్రహం ఉంటుందని వ్యాపార ఉద్యోగ, ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గట్టుపల్లి శ్రీనివాసులు, మౌనిక, రవితేజ, చైతన్య జయ కిషోర్ సాయి స్వరూప్ తదితర భక్తులు పాల్గొన్నారు



# రాజంపేటలో కీర్తన గోల్డ్ లోన్ పై కస్టమర్ల ఆందోళన

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట పట్టణంలోని ఆర్ఎస్ రోడ్‌లో ఉన్న కీర్తన గోల్డ్ లోన్ సంస్థ పై కస్టమర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గోల్డ్ రిలీజ్ కోసం వచ్చిన వినియోగదారుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి, తాకట్టు పెట్టిన బంగారం ఇవ్వకుండా యాజమాన్యం తిప్పుకుంటోందని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల వివరాల ప్రకారం గురువారం ఉదయం ఓ కస్టమర్ గోల్డ్ రిలీజ్ కోసం సుమారు డబ్బులు చెల్లించినప్పటికీ బంగారం ఇవ్వలేదని తెలిపారు. ఇదేమని సిబ్బంది ని ప్రశ్నిస్తే మీకు డబ్బులు ఎలా వచ్చాయి, మీ బ్యాంకు స్టేట్మెంట్ తీసుకురండి అని సిబ్బంది దురుసుగా ప్రవర్తించినట్టు వారు తెలిపారు. స్టేట్మెంట్ తీసుకువచ్చినప్పటికీ గోల్డ్ ఇవ్వకపోవడంతో మీడియా చొరవతో బాధితుడికి గోల్డ్ రిలీజ్ చేసిన సిబ్బంది. నెల కిందట మరో కస్టమర్ వద్ద నుంచి రూ.4,40,000 తీసుకుని కూడా గోల్డ్ రిలీజ్ చేయకుండా సాంకేతిక సమస్యలు అని జవాబు ఇచ్చినట్లు మరొక బాధితులు తెలిపారు. ఒంటిమిట్ట మండలానికి చెందిన మరో కస్టమర్ 20 లక్షలు నగదు చెల్లించినప్పటికీ చూస్తున్నాము, ఇస్తాము అని చెపుతూ మరుసటి రోజు సాయంత్రం బంగారు ఇచ్చిన వైనం. దీంతో పలువురు కస్టమర్లు కార్యాలయం వద్దకు చేరుకుని సిబ్బందిని నిలదీశారు. తమ డబ్బులు తీసుకుని బంగారం ఇవ్వకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు లోని సిబ్బంది కొంత మంది బయట దళా రులతో చేతులు కలిపి కస్టమర్ ల బంగారు అమ్మేస్తూ వాటాలు కూడా తీసుకుంటున్నట్లు బాధితులు చర్చించుకుంటున్నారు. కొందరు బాధితులు అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ఘటన పై సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు..






# చెన్నై విఐటీలో సైబర్ డిఫెండర్ కోర్స్-1 నిర్వహణ

## - మిట్స్ అధ్యాపకుడు,విద్యార్థి అద్భుత ప్రతిభ

## - అభినందించిన ఛాన్సలర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి

మదనపల్లె (ప్రజా సీమ) :



మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి,ఎన్‌సీసీ క్యాడెట్ అండర్ ఆఫీసర్ ఎన్.సాయి హార్ధిక్ కుమార్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక సైబర్ డిఫెండర్ కోర్స్–1లో విశేష ప్రతిభ కనబరిచారని వైస్ ఛాన్సల్లర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ చెన్నైలోని వీఐటీ (విట్ చెన్నై)లో 12 రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి శిక్షణా శిబిరంలో తొలి 10 రోజులపాటు సైబర్ సెక్యూరిటీ, సైబర్ డిఫెన్స్,డిజిటల్ భద్రత,నెట్‌వర్క్ సెక్యూ రిటీ తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై నిపుణులచే శిక్షణ అందించారని తెలిపారు.అనంతరం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటీ) ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ సర్టిఫికేషన్ పరీక్షకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 268 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఈ శిబిరంలో పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్ తరఫున తిరుపతి గ్రూప్ నుంచి కేవలం 8 మంది క్యాడెట్లలో చిత్తూరు జిల్లా 35(ఏ) బెటాలియన్ ఎన్‌సీసీ నుంచి ఎంపికైన ఏకైక క్యాడెట్‌గా ఎన్.సాయి హార్ధిక్ కుమార్ నిలవడం గర్వకారణమని తెలిపారు.ఈ శిబిరాన్ని ఎన్‌సీసీ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ వీరేంద్ర వత్స,తమిళనాడు,పుదుచ్చేరి,అండమాన్–నికోబార్ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కమోడోర్ నంబియత్ సుదీప్ లు పర్యవేక్షణ వహించి సర్టిఫికెట్ ను అందజేశారని తెలిపారు.శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన ఎన్.సి.సి విద్యార్థిని యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ,ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్ మరియు 35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ మోనిష్ ఎన్.వి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ పీ.లోకనాథన్ అభినందనలు తెలియజేశారు.35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ తరపున సహాయసహకారాలు అందించిన కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ మోనిష్ ఎన్.వి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ పీ.లోకనాథంలకు ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# నెల్లూరులో మొదలైన రొట్టెల పండుగ

## ఐదు రోజులపాటు కొనసాగనున్న పండుగ

## దర్శనానికి భారీగా తరలివస్తోన్న భక్తులు

నెల్లూరు, జూన్26ప్రజా సీమ ప్రతినిధి

మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన నెల్లూరులోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ప్రారంభమైంది. ఇది 5 రోజులపాటు కొనసాగనుంది. అమరుల సమాధుల దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తోన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి బారా షహీద్ దర్గాకు తరలివచ్చిన భక్తులు సమాధులకు పూజలు నిర్వహిస్తున్నారు. పూజల కోసం భక్తులు క్యూలైన్లలో వేచిఉన్నారు. స్వర్ణాల చెరువు వద్ద వరాల రొట్టెలు పంచుకుంటున్న భక్తులతో పది ఘాట్లు కిటకిటలాడుతున్నాయి. భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసింది.బారా షహీద్ దర్గాను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి నారాయణ అన్నారు. ఎంతో నమ్మకంతో దేశ, విదేశాల నుంచి భక్తులు వస్తున్నారని, స్వర్ణాల చెరువులో నీటి శుభ్రతపై ప్రత్యేక దృష్టిపెట్టామని చెప్పారు. రొట్టెల పండుగ విధుల్లో 6,315 మంది మున్సిపల్ సిబ్బంది, 1,870 మంది పోలీసులు, గజ ఈతగాళ్లు పని చేస్తున్నారన్నారు. స్వర్ణాల చెరువులో షికారు కోసం 8 బోట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, అందరూ బాగుండాలని రొట్టె స్వీకరించనని నారాయణ అన్నారు.బారా షహీద్ దర్గా రొట్టెల పండగకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు లక్షల్లో తరలి వచ్చారు. స్వర్ణాల చెరువులో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. (ఈనెల 26) నేటి నుంచి ఈ నెల 30 వరకు వివిధ రకాల కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా మంత్రి నారాయణ ఆదేశాల మేరకు కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఎస్పీ అజిత వేజెండ్ల, జేసీ మొగిలి వెంకటేశ్వర్లు, నగరపాలకసంస్థ కమిషనర్ నందన్ నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డా.సుజాత ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు, అంబులెన్స్‌లు సిద్ధం చేశారు. 15 బోట్లతో షిఫ్ట్‌కు 15 మంది చొప్పున గజ ఈత గాళ్లతో ప్రమాదాలు జరగకుండా మత్స్యశాఖ జేడీ చాంద్ బాషా ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. నిరంతర విద్యుత్తు సరఫరాకు ఏర్పాట్లు చేసినట్లు ఎస్‌ఈ రాఘవేంద్రం తెలిపారు.

# డ్రమ్ములో నాలుగేళ్ల చిన్నారి మృతదేహం

## పులివెందులలో దారుణ ఘటన

పులివెందుల, జూన్26ప్రజా సీమ ప్రతినిధి

పులివెందులకు సమీపంలోని గ్రామంలో జరిగిన దారుణ ఘటన సంచలనంగా మారుతోంది. గురువారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయిన నాలుగేళ్ల చిన్నారి చివరికి ఇంటి పరిసరాల్లో ఉండే డ్రమ్ములో మృతదేహమై కనిపించింది. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఎక్కడికైనా వెళ్లి ఆడుకుంటుందేమో అన్న ఆలోచనలో ఉన్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఈ చిన్నారి అలా చూసి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఇదంతా పొరుగింటి వారు చేసిన పనిగా అనుమానిస్తున్నారు. నాలుగేళ్ల చిన్నారి డ్రమ్‌లోకి వెళ్లేంత హైట్ కాదని చంపేసి అందులో పడేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. లింగాల మండలం లోపట్నూతల గ్రామంలో ఆ దారుణం జరిగింది. చిన్నారి పేరు నిత్విక. నాగవేటి రామాచారి, సృజన దంపతుల కుమార్తె. ఇంటి ఆవరణంలో ఆడుకుంటూనే గురవారం సాయంత్రం కనిపించుండా పోయింది. చిన్నారి కోసం చాలా ప్రాంతాల్లో గాలించారు. చివరకు ఆ చిన్నారి నీళ్ల ట్యాంకులో పడి ఉంది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. డ్రమ్ నాలుగు అడుగులు ఉంటుందని చిన్నారి అందులో ఎలా పడి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇది గిట్టని వారు చేసిన పనిగానే చెబుతున్నారు.

# పంచాయతీల్లో సుమారు 20 కోట్ల రూపాయల స్కాం!?

## పంచాయతీల్లో నిధుల దుర్వినియోగంపై విచారణ

అమరావతి, జూన్26ప్రజా సీమ ప్రతినిధి

గ్రామ పంచాయతీల్లో కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగమయ్యాయి. 669 పంచాయతీల్లో సుమారు 20 కోట్ల రూపాయల నిధులు నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పెట్రోల్, డీజిల్ ఖర్చుల పేరిట ఇతర పనుల బిల్లులను అప్‌లోడ్ చేసి నిధులు మళ్లించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో కొందరు సర్పంచులు, కార్యదర్శుల పాత్రపై అధికారులు దృష్టి సారించారు. గ్రామ పంచాయతీల నిధులను ఇంటి దొంగలు మేసేశారు. పదవీకాలం ముగిసే ముందు కొందరు సర్పంచ్‌లు, కార్యదర్శులతో కుమ్మక్కై చేతివాటం ప్రదర్శించారు. పంచాయతీల్లో ఖర్చుల నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లోని కంటింజెంట్ మాడ్యూల్‌ను కొందరు కార్యదర్శులు దుర్వినియోగం చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ఖర్చుల కింద ఇతర పనులకు సంబంధించిన బిల్లులు అప్‌లోడ్ చేసి, సీఎఫ్ఎంఎస్ ద్వారా చెల్లింపులు పొందినట్లు వెల్లడైంది.పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలంలోని పంచాయతీల్లో డీజిల్ ఖర్చుల పేరిట సుమారు 25 లక్షల రూపాయలు చూపారు. విజయవాడ గ్రామీణ మండలం ప్రసాదంపాడులో దాదాపు 17 లక్షల రూపాయలు, అలాగే తిరుపతి జిల్లా వెంకటగిరిలో 32 లక్షల రూపాయలు డ్రా చేసినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో మరిన్ని ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. కాలువల మరమ్మతులు, తాగునీటి పైపులైన్ల రిపేర్లు, మోటార్ల నిర్వహణ, బ్లీచింగ్ పౌడర్ కొనుగోళ్లుతో పాటు ఎల్‌ఈడీ వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు జరిగినట్లు చూపించి బిల్లులు సమర్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆ పనులు నిజంగా జరిగాయా? లేక తప్పుడు బిల్లులు సృష్టించారా? అన్న కోణంలో అధికారులు లోతుగా విచారణ చేపట్టనున్నారు. పంచాయతీల్లో నిధుల ఖర్చుల కోసం ప్రభుత్వం పనులు, మెటీరియల్ సేకరణ, కంటింజెంట్ వంటి ప్రత్యేక మాడ్యూళ్లను అమలు చేయాలని ఆదేశించింది. అయినప్పటికీ కొందరు అధికారులు వాటిని పక్కనబెట్టి కంటింజెంట్ మాడ్యూల్‌లోనే వివిధ రకాల బిల్లులను అప్‌లోడ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త మాడ్యూళ్లను కచ్చితంగా అమలు చేయడం ద్వారా అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక నిధుల గోల్‌మాల్ వ్యవహారంలో బాధ్యులెవరు? నిధులు నిజంగానే దుర్వినియోగమయ్యాయా? అనే విషయాలు విచారణ పూర్తైన తర్వాత స్పష్టత రానుంది.

# పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఆగివున్న లారీని ఢీకొట్టిన తుపాను వాహనం

## ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి


పల్నాడు, జూన్26ప్రజా సీమ ప్రతినిధి

పల్నాడు జిల్లాలో.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. నలుగురు మృతి చెందారు. జిల్లాలోని.. మాచర్ల నగరవనం దగ్గర ఆగివున్న లారీని తుపాను వాహనం ఢీకొట్టింది. దీంతో వాహనంలోని నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. మరికొందరు గాయాలపాలయ్యారు. వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలిసింది. బంధువులు మృతి చెందడంతో తుపాను వాహనంలో పామూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదం కలిగించింది. విషయం తెలుసుకున్న స్థానికులు.. అయ్యో అంటున్నారు. చనిపోయిన వారి బంధువులను ఓదార్చేందుకు వెళ్తూ.. చనిపోవడం అనేది వారిని కలచివేసింది. తుపాను వాహనం అతివేగంతో రావడం వల్ల ఈ ప్రమాదం జరిగివుంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఐతే.. మన ఏపీ, తెలంగాణలో రోడ్లపై తరచూ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కొన్ని చోట్ల స్ట్రీట్ లైట్లు ఉండట్లేదు. మరికొన్ని చోట్ల రోడ్లపై గతుకులు బాగా ఉంటున్నాయి. అతివేగం చాలా ప్రాణాలు తీస్తోంది. వాహనం వేగంగా వెళ్లేదైనా.. నెమ్మదిగా వెళ్లడం మేలు. ఇలాంటి ప్రమాదాల్లో చాలా ప్రాణాలు కోల్పోతుంటే.. వారి కుటుంబ సభ్యులు అనేక రకాలుగా కష్టాల్లో పడుతున్నారు.

# సాయికృష్ణ లాకప్ డెత్ సిట్ రిపోర్ట్‌లో కీలక అంశాలు

అమరావతి, జూన్26ప్రజా సీమ ప్రతినిధి

ఆంధ్ర ప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ లాకప్ డెత్‌కు సంబంధించి సిట్ తయారు చేసిన రిపోర్టు ద్వారా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాకప్ డెత్ ఎలా జరిగిందనే దానిపై సిట్ పూర్తి వివరాలను సేకరించింది. సాయికృష్ణ మృతదేహాన్ని మాయం చేయడంలో సిఐ నాగరాజుకు ఇద్దరు కానిస్టేబుల్స్, అతడి స్నేహితుడు సాయం చేశాడని సిట్ తన రిపోర్టులో పేర్కొంది. సీఐ నాగరాజు అరెస్ట్ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన హెడ్ కానిస్టేబుల్స్ అశోక్, నాని. సీఐ నాగరాజుకు నమ్మినభంటుగా ఉన్న హెడ్ కానిస్టేబుల్ అశోక్. ఇక సీఐ పేరు చెప్పి ప్రైవేట్ వ్యవహారాలను నడపడటంతో హెడ్ కానిస్టేబుల్ నాని కీలకం. ఇటివలే కృష్ణలంకలో హెడ్ కానిస్టేబుల్ నానికి పోస్టింగ్. మృతదేహాన్ని మాయం చేయడంతో కీలకంగా వ్యవహరించిన సీఐ సన్నిహితుడు అయినా సురేశ్. గత నెల 29వ తేదీన సాయికృష్ణ మేనమామ నవరంగ్ ను సెటిల్ మెంట్ కి పిలిచిన సురేష్. వడ్డేశ్వరంలోని నవరంగ్ ఇంటికి బ్లాక్ కలర్ వెహికల్ లో హెడ్ కానిస్టేబుల్స్ అశోక్, నాని తో కలిసి వెళ్లిన సురేష్. ఇదే అంశాన్ని సిట్ అధికారులకు చెప్పిన సాయికృష్ణ మేనమామ నవరంగ్ . సాయికృష్ణ మృతదేహాన్ని మాయం చేయడంలో ఈ ముగ్గురు సీఐ నాగరాజుకు సాయం చేసినట్లు గుర్తించిన సిట్. పరారీలో ఉన్న ఈ ముగ్గురి కోసం గాలిస్తున్న సిట్ అధికారులు .



# ప్రతి "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమం తప్పనిసరి

## అధికారులకు ఆదేశాలు జారీచేసిన పవన్

అమరావతి, జూన్26ప్రజా సీమ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శుక్రవారం "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు కాలువల శుద్ధి, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో మురుగు నీటి నిల్వలను తొలగించి, తాగునీటి పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, దోమల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, అన్ని గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

## అధిక ఫీజుల నియంత్రణకు అధ్యయనం చేయాలి

## విద్యాశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి లోకేశ్

అమరావతి, జూన్26ప్రజా సీమ ప్రతినిధి

ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణకు అధ్యయనం చేయాలని మంత్రి లోకేశ్? విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ యువతకు ఉపయోగపడేటట్లు రూపొందించిన నైపుణ్యం పోర్టల్‌ను జులైలో ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఇందులో నమోదైన ప్రతి ఒక్కరికీ ఆన్‌లైన్ స్కిల్ కార్డు జారీ చేయాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని నైపుణ్య విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు దేశంలోనే ఒక నమూనాగా నైపుణ్య వర్సిటీల చట్టం ఉండాలని సూచించారు.ఉండవల్లి నివాసంలో పాఠశాల, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి - శిక్షణ శాఖలపై మంత్రి లోకేశ్? సమీక్ష నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రణకు ఇతర రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపై దృష్టి సారించాలన్నారు. అమరావతిలో రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయంతో పాటు విశాఖలో జిల్లా కేంద్రీయ గ్రంథాలయం, మంగళగిరిలో స్కిల్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ఇందుకు సంబంధించిన భవన నమూనాలను మంత్రి పరిశీలించారు. వచ్చే నెలలో అమరావతిలో రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని లోకేశ్? తెలిపారు.విశ్వవిద్యాలయాల అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. వర్సిటీల్లో 1,523 అధ్యాపక పోస్టులకు లక్షా 89 వేల 316 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వివరించారు. ప్రతి దరఖాస్తు డేటాను పరిశీలించాలని స్పష్టం చేశారు. వర్సిటీ యూనిట్‌గా నియామకాలు చేపడుతున్నందున సెలక్షన్ కమిటీల ఎంపికకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని తెలిపారు. పీఎం సేతు పథకం కింద రాష్ట్రానికి ఐదు క్లస్టర్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇందులో ఉక్కు, నౌకల నిర్మాణం, పెట్రోకెమికల్ క్లస్టర్ ఏర్పాటుకు అర్సెలర్ మిట్టల్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. పునరుత్పాదక ఇంధనం, ఫార్మా, ఆక్వా, శ్రీసిటీ క్లస్టర్లలో పీఎం సేతు పథకం కింద ఐటీఐలను బలోపేతం చేయాలని సూచించారు. ఐటీఐలలో ఏఐ ల్యాబ్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ కోర్సులు పూర్తి చేసిన వారికి ఓంక్యాప్ ద్వారా జపాన్‌లో ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి సారించాలని తెలిపారు. ఓంక్యాప్ ద్వారా 146మందికి విదేశీ ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. ప్రతి 3 నెలలకోసారి నియోజకవర్గాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఉద్యోగ మేళాలతో ఇప్పటి వరకు లక్ష 30వేల మందికి ఉద్యోగులు కల్పించినట్లు అధికారులు చెప్పారు. ఉద్యోగ మేళాలను రాష్ట్ర స్థాయి కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ఈ ఏడాది 1.06లక్షల మంది విద్యార్థులు వచ్చారని మంత్రి లోకేశ్?కు అధికారులు తెలిపారు.



రాష్ట్రంలో 7 వేల 620 ప్రాథమికోన్నత బడులు ఉండగా 3వేల 515 పాఠశాలల్లో గరిష్ఠ సామర్థ్యం మేర విద్యార్థులు ప్రవేశాలు పొందారని చెప్పారు. విద్యా రంగంలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగానే విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని, ఈ ఏడాది 159 పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా మారాయని తెలిపారు. సెప్టెంబరు 5 నుంచి 175 లీప్ పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు గణితం, సామాన్యశాస్త్రం సబ్జెక్టులకు సంబంధించి ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రీ పైలట్ ప్రాజెక్టుగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# సవాళ్లతో మరోసారి దద్దరిల్లిన తాడిపత్రి

## - ప్రభాకర్ రెడ్డి, పెద్దారెడ్డి హౌస్ అరెస్టు!

తాడిపత్రి, జూన్26ప్రజా సీమ ప్రతినిధి

అనంతపురం జిల్లా రాజకీయాల్లో తాడిపత్రి స్టైలే వేరు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య పొలిటికల్ హీట్ కాగుతూనే ఉంటుంది. తాజాగా మరోసారి అలాంటి పరిస్థితి ఏర్పడింది. జేసీ ప్రభాకర్ రెడ్డి చేస్తున్న రాజకీయాలకు వ్యతిరేకంగా తాడిపత్రి సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద దీక్ష చేస్తున్నట్టు కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రకటించారు. దీనికి వ్యతిరేకంగా జేసీ ప్రభాకర్ రెడ్డి ఏకంగా వైసీపీ నేతల ఇంటి ముందే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఇలా ఇరు వర్గాల నుంచి వచ్చిన ప్రకటనతో తాడిపత్రిలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో భారీగా మోహరించిన పోలీసులుల ఇరువురిని ఇంటి నుంచి బయట అడుగు పెట్టనీయకుండా కట్టడి చేశారు. అటు అనంతపురం జిల్లా వ్యాప్తంగా కూడా కీలక నేతలను అడ్డుకున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే తాడిపత్రిలో మాత్రం రాజకీయం వేరుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఉద్రిక్తతలు, రాజకీయ సవాళ్లు సాగుతూనే ఉంటాయి. హింసాత్మక రాజకీయాలు చేస్తున్నారని పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య నిత్యం వివాదాల సుడులురేగుతూనే ఉంటాయి. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి ఏర్పడింది. జేసీ ప్రభాకర్ రెడ్డి రాజకీయాలకు వ్యతిరేకంగా దీక్ష చేపట్టారు పెద్దారెడ్డి. తాడిపత్రి నడిబొడ్డున ఉన్న గాంధీ బొమ్మ సెంటర్‌లో తన అనుచరులు, నేతలతో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనికి జిల్లా వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. భారీగా తరలివచ్చేందుకు ప్లాన్ చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి చేస్తున్న కార్యక్రమానికి కౌంటర్‌గా టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆందోళనలకు పిలుపునిచ్చారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఇంటి ముందు తాను నిరసన చేస్తున్నట్టు ప్రకటించారు. అధికారంలో ఉన్న తనతోపాటు టీడీపీ శ్రేణులను కేసులు పెట్టి హింసించిన వ్యక్తి ఇప్పుడు దీక్షలు చేయడాన్ని తప్పుపట్టారు జేసీ ప్రభాకర్ రెడ్డి. ఇలాంటి వ్యక్తులు చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని అన్నారు.

# రణబాలి షూటింగ్‌లో విజయ్ గొంతెమ్మ కోర్కెలు

## సోషల్ మీడియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టిన నిర్మాత

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆయన నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇటీవల ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్‌గా మారాయి. 'రణబాలి' చిత్రీకరణ సమయంలో విజయ్ దేవరకొండ ఐదు కారవాన్లు ఏర్పాటు చేయాలని కోరారని, తన వెంట పెద్ద సంఖ్యలో అసిస్టెంట్లు ఉండాలని డిమాండ్ చేశారనే ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ వార్తలు అభిమానుల్లో చర్చకు దారితీశాయి. ఈ ప్రచారంపై ఇప్పటికే విజయ్ దేవరకొండ బృందం స్పందించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. హీరోపై కావాలనే తప్పుడు ప్రచారం జరుగుతోందని పేర్కొంది. అసత్య కథనాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని విజయ్ టీమ్ హెచ్చరించింది. తాజాగా ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి కూడా స్పందించారు. షూటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, విజయ్ దేవరకొండ నుంచి అసాధారణమైన డిమాండ్లు ఏవీ రాలేదని ఆయన స్పష్టం చేశారు. విజయ్ ఎప్పుడూ పనిపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తారని, సమయపాలనకు ప్రాధాన్యం ఇస్తారని నిర్మాత తెలిపారు. ఆయనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. ఇక 'రణబాలి' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్నారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'రణబాలి' చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తయింది. మిగిలిన భాగాన్ని వేగంగా పూర్తి చేసి సినిమాను సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# మా ఇంటి బంగారం కోసం సమంతను ఒప్పించా: రాజ్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. విడుదలైన తొలి వారం రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విజయాన్ని సెలబ్రేట్ చేసేందుకు హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నిర్మాత, దర్శకుడు రాజ్ నిడిమోరు చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమంత వ్యక్తిగత జీవితం, కెరీర్, ఈ సినిమా ప్రయాణం గురించి ఆయన పంచుకున్న విషయాలు అందరినీ భావోద్వేగానికి గురిచేశాయి.మేము ఎన్నో హిందీ ప్రాజెక్టులు చేశాం. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'స్త్రీ' వంటి ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. కానీ 'మా ఇంటి బంగారం' ఇచ్చిన తృప్తి మాత్రం పూర్తిగా భిన్నం. ఈ సినిమా నాకు గుండెకు చాలా దగ్గరైంది. తెలుగు ప్రేక్షకులు చూపించిన ప్రేమ, ఆదరణ నాకు జీవితాంతం గుర్తుండిపోతుంది' అని రాజ్ చెప్పారు. సినిమా నిర్మాణ సమయంలో ఎదురైన సవాళ్లను గుర్తు చేసుకున్న రాజ్, ఒక ఆసక్తికర విషయాన్ని కూడా వెల్లడించారు. ఈ సినిమా ప్రారంభమైన సమయంలో సమంత వ్యక్తిగత జీవితం, ఆరోగ్యంపై బయట ఎన్నో రకాల ప్రచారాలు జరిగాయి. ఆ సమయంలో ఆమె సినిమాలకు దూరంగా ఉండాలనే ఆలోచనలో ఉండేది. నిజానికి ఇక సినిమాలు చేయకూడదని కూడా అనుకుంది. అయితే కనీసం ఈ ఒక్క సినిమా అయినా చేయాలని నేనే బలవంతం చేసి ఒప్పించాను అని రాజ్ వెల్లడించారు.



## మరో మూడు నెలల్లో వారణాసి పూర్తి

## ముఖ్యమైన షూటింగ్ పూర్త ఇచేశామన్న జక్కన్న

మహేశ్ బాబు, ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ 'వారణాసి' సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సినీ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. ఈ చిత్ర షూటింగ్ మరో నాలుగు నెలల్లో, అంటే ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారానికల్లా పూర్తిగా ముగియనుందని దర్శకుడు రాజమౌళి స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన 'ఆన్సీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫెస్టివల్'లో పాల్గొన్న ఆయన ఒక అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోయే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణతో పాటు వారణాసిలోని ముఖ్యమైన భాగాల షూటింగ్ కూడా ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం కేవలం కథను అనుసంధానం చేసే చిన్న చిన్న సన్నివేశాలను మాత్రమే తెరకెక్కిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇక ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఐమాక్స్ ఫార్మాట్‌లో రూపొందించడంపై రాజమౌళి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కథ ఐమాక్స్ స్క్రీన్‌పై చూస్తేనే అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని తాము ముందుగానే భావించామని, అయితే ఈ ఫార్మాట్ కోసం కథలో ఎలాంటి ప్రధాన మార్పులు చేయలేదని కేవలం సాంకేతిక పరమైన సర్దుబాట్లు మాత్రమే చేశామని తెలిపారు. సాధారణంగా మన కళ్లు సినిమా స్కోప్ ఫార్మాట్‌కు అలవాటు పడ్డాయని, అందువల్ల అటు ఐమాక్స్, ఇటు సినిమా స్కోప్ రెండింటికీ సరిపోయేలా 'అనోమార్ఫిక్ ఫ్రేమింగ్' పద్ధతిని ఉపయోగించి దృశ్యాలను చిత్రీకరించినట్లు వివరించారు.

# మర్డర్ మిస్టరీలో తత్వం మూవీ

మర్డర్ మిస్టరీ జానర్‌లో.. ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ ఇచ్చేందుకు సిద్ధమవుతోన్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరోహీరోయిన్లుగా నటిస్తోన్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటూ.. సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. సైతాన్ సంతానమే గ్రహణం రోజు పుట్టి సైకోలుగా ప్రవర్తిస్తుంటారనే పాయింట్‌ని బేస్ చేసుకుని, ఈ సినిమా రూపుదిద్దుకున్నట్లుగా ట్రైలర్‌లో చూపించారు. అలాంటి టైమ్‌లో పుట్టిన ఓ వ్యక్తి చేసే హత్యల చుట్టూ కథని నడిపిస్తూ.. నిజంగా ఆ హత్యలను ఆ వ్యక్తే చేస్తున్నాడా? లేదంటే వేరే ఎవరైనా చేయిస్తున్నారా? అనే క్యూరియాసిటీని పెంచేలా ఈ ట్రైలర్‌ని కట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది.




# దీవానా సినిమా సూపర్బ్ అన్న శ్రీవిష్ణు

## నేడు ఒకటి కొంటే రెండు టిక్కెట్ల ఆఫర్

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఇటీవల విడుదలైన చిన్న చిత్రం 'దీవాన' పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సినిమా సక్సెస్ సాధించిన నేపథ్యంలో చిత్రబృందం తాజాగా 'థ్యాంక్యూ మీట్' నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు ప్రేక్షకులకు ఒక బంపర్ ఆఫర్ ప్రకటించి సర్‌ప్రైజ్ చేశారు. 'దీవాన' సినిమా తనకు విపరీతంగా నచ్చేసిందని పేర్కొన్న శ్రీవిష్ణు.. ఈ చిత్రాన్ని మరింత మంది ప్రేక్షకులకు చేరువ చేసేందుకు ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. శనివారం ఈ సినిమా ప్రదర్శితమవుతున్న ప్రతి థియేటర్‌లోనూ, మొదటి 25 టికెట్లకు గానూ ఒకటి కొంటే మరొకటి ఉచితం ఆఫర్‌ను వర్తింపజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ వినూత్న ఆఫర్ వల్ల సినిమాకు మౌత్ పబ్లిసిటీ మరింత పెరిగి, థియేటర్లలో లాంగ్ రన్ లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీవిష్ణు సినిమాపై తనకున్న ఫీలింగ్స్‌ను పంచుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నాతో 'సింగిల్' చిత్రాన్ని నిర్మించిన లేడీ ప్రొడ్యూసర్ విద్య కొప్పినీడి కోరడంతో నిన్న ఈ సినిమా ఫస్ట్ హాఫ్ చూశాను. అయితే ఇంటర్వెల్‌లో వచ్చిన ట్విస్ట్‌కి నాకు ఒక్కసారిగా చిప్ ఎగిరిపోయింది. దాంతో మిగతా పనులన్నీ పక్కన పెట్టేసి మరీ సెకండ్ హాఫ్ కూడా పూర్తిగా చూశాను' అని శ్రీవిష్ణు నవ్వుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడి ప్రతిభను, నటీనటుల నటనను శ్రీవిష్ణు మనస్ఫూర్తిగా అభినందించారు. దర్శకుడికి ఎంత టాలెంట్ ఉందో, దానికి తగ్గట్టుగానే అద్భుతమైన టెక్నీషియన్స్, ఆర్టిస్టులు దొరకడం వల్లే సినిమా ఇంత బాగా వచ్చిందని కొనియాడారు.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma